# Social Studies Model Paper - II

విభాగం - I 4 × 4 = 16

1. ప్రపంచ వ్యాప్తంగా 20వ శతాబ్దంలో జరిగిన నూతన పరిణామాలను తెలపండి?

(లేదా)

భారతదేశ విభజనకు దారితీసిన ప్రధాన కారణాలు, దేశ విభజన తర్వాత జరిగిన ప్రధాన ఘట్టాలు పేర్కొనండి?

2. కింది పెరాగ్రాఫ్‌ను చదివి వ్యాఖ్యానించండి.

''యుద్ధ వినాశానికి గురైన దేశాలు తమ ఆర్థిక పరిస్థితిని పునర్నిర్మించుకుంటున్న క్రమంలో ప్రపంచం కొత్త ప్రక్రియలను చూసింది. ఈ ప్రక్రియలో ముఖ్యమైనవి మూడు:- ఐక్యరాజ్యసమితి ఏర్పాటు, ప్రచ్ఛన్న యుద్ధం, వలసపాలన నుంచి విముక్తి. నాజీ భావాలైన నియంతృత్వం, సామ్రాజ్యవాదాలకు విరుద్ధంగా శాంతి, ప్రజాస్వామ్యం, దేశాల స్వాతంత్రం అన్న సూత్రాల కోసం రెండో ప్రపంచ యుద్ధం జరిగింది. కాబట్టి మొదటి కర్తవ్య నిర్వహణకు అన్ని దేశాల్లో శాంతి, అభివృద్ధి వెల్లి విరిసేలా ఒక ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయడం. ఇది ఐక్యరాజ్య సమితి స్థాపనకు దారి తీసింది''.

(లేదా)

కింది పెరాగ్రాఫ్‌ను చదివి వ్యాఖ్యానించండి.

ఒక జాతిని కాపాడటంలో అన్నింటికంటే స్థిరమైన అంశం మహిళ. ఒక జాతి అంతరించిపోకుండా ఉండటానికి ముఖ్యమైనవన్నీ ఆమెకు బాగా అర్థం అవుతున్నాయి. ఎందుకంటే ఈ వేదన వల్ల ముందుగా ప్రభావితమయ్యేది ఆమె పిల్లలే. అందుకే ఈ పోరాటంలో మహిళల భాగస్వామ్యం ప్రకృతి సిద్ధమైంది, దైవీకృతమైంది. ఈ అభిప్రాయానికి సంబంధించిన ఉద్దేశాలను విశ్లేషించండి.

3. మీకిచ్చిన ప్రపంచపటంలో కింది ప్రదేశాలను గుర్తించండి?

ఎ. నెదర్లాండ్స్ బి. వాషింగ్టన్ సి. జపాన్ డి. నైజీరియా

(లేదా)

ఎ. స్విట్జర్లాండ్ బి.టర్కీ సి. కెనడా డి. మయన్మార్

4. ''బహుళ పార్టీ వ్యవస్థ వల్లే ప్రజాస్వామ్యం బలపడుతుంది''. దీనిపై నీ అభిప్రాయమేమిటో తెలుపుతూ, దానిని సమర్థించుకోండి?

(లేదా)

''విద్యార్థుల ఐక్యకార్యాచరణ సంఘం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో కీలక పాత్ర పోషించింది.''ఈ వాక్యానికి సమర్థనగా నీకు తెలిసిన వాస్తవాలను వివరించండి?

విభాగం - II 6 × 2 = 16

5. ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన తీవ్ర ఆర్థిక మాంద్యానికి కారణాలు ఏమిటి? వాటిలో మీరు ఏవి ప్రధానమైనవని భావిస్తున్నారు?
6. చైనాలో నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు ఏ విధంగా జరిగింది?
7. మహాత్మగాంధీ వ్యక్తిత్వంలో నీకు స్ఫూర్తినిచ్చిన అంశాలు ఏమిటి? అవి నీ పై ఏ విధమైన ప్రభావం చూపాయని నీవు భావిస్తున్నావు?
8. 'అంటరానితనానికి కులవివక్ష మూలకారణం' దీనిపై నీ అభిప్రాయమేమిటి?
9. ప్రస్తుత తెలంగాణ శాసన సభలో ఏయే జాతీయ పార్టీలు, ఏయే ప్రాంతీయ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. వాటిలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఏది?
10. మీ కిచ్చిన భారతదేశ రాజకీయ పటంలో మన దేశానికి ప్రధానమంత్రులుగా పనిచేసిన వారి సొంత రాష్ట్రాలను గుర్తించండి? (ఎవరైనా నలుగురివి మాత్రమే)
(గమనిక : వారిపేరు రాష్ట్రాను పటంలో రాయండి)


విభాగం - III 7 × 1 = 7

11. దురహంకార పూరిత జాతీయతావాదం అనగా ఏమిటి?
12.



a) పై చిత్రం లో ఉన్న ప్రముఖ వ్యక్తి ఎవరు?
b) ఆయన ప్రత్యేకత ఏమిటి?

13. కింది రేఖాచిత్రం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

a) రష్యా ఏ సంవత్సరంలో అత్యధికంగా అణ్వాయుధాలను కలిగి ఉంది? అదే సంవత్సరంలో అమెరికా ఎన్ని అణ్వాయుధాలను కలిగి ఉంది?

b). ఏ సంవత్సరం నుంచి రష్యా, అమెరికాల అణ్వాయుధ నిల్వలు తగ్గుముఖం పట్టాయి?

14.

| మొత్తం పంట వేసిన విస్తీర్ణం (మి.హెక్టార్లు) | | | |
|---|---|---|---|
| ప్రాంతం | 1955-56 | 2006-07 | వృద్ధి శాతం |
| ఆంధ్ర | 4.2 | 5.3 | 20 |
| తెలంగాణ | 4.8 | 5 | 5 |

పై పట్టిక ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.


ఎ) మొత్తం పంట వేసిన విస్తీర్ణం 1955-56, 2006-07 లలో పోల్చితే వృద్ధి శాతంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలల్లో తేడా ఎంత ఉంది?

బి) స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మొత్తం పంట వేసిన విస్తీర్ణం ఏ ప్రాంతంలో అధికంగా ఉంది?

15. సామాజిక ఉద్యమాలు మౌళిక అంశాలు ఏమిటి?

16. పార్లమెంటరీ వ్యవస్థ అంటే ఏమిటి?

17. కింది రేఖా చిత్రాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) 2010లో భారతదేశ మొత్తం జీడీపీలో సైనిక ఖర్చు ఎంత శాతంలోపు ఉంది?

బి) ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు గత 10 సంవత్సరాల నుంచి ఏ విధంగా ఉంది?

విభాగం - IV 10 × 1/2 = 5

18. కింది వారిలో నానా జాతి సమితి రూపకల్పనలో ప్రముఖ పాత్ర వహించినవారు ఎవరు? ( )
ఎ. జవహర్‌లాల్ నెహ్రూ బి. ఉడ్రో విల్సన్ సి. విన్‌స్టన్ చర్చిల్‌డి. వ్లాదిమిర్ లెనిన్

19. జపాన్ పార్లమెంట్‌ను ఏమిని పిలుస్తారు ( )
ఎ. డైట్ బి. సెనెట్ సి. డ్యూమా డి. చాంబర్

20. సన్-యెట్-సెన్ మూడు సిద్ధాంతాలు ఏమిటి? ( )
ఎ. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం బి. ఏకత, సమగ్రత, సౌభ్రాతృత్వం
సి. లౌకికత్వం, సమానత్వం, ఏకత్వం డి. జాతీయతావాదం, సామ్యవాదం, ప్రజాస్వామ్యం

21. 'పాకిస్తాన్' అన్న పేరును రూపొందించిన వారు ఎవరు? ( )
ఎ. మహ్మద్ అలీ జిన్నా బి. మొహ్మద్ ఇక్బాల్ సి. చౌదరీ రెహ్మత్ డి. మౌలానా హస్రత్ మొహానీ

22. కింది వాటిలో సమాఖ్య వ్యవస్థ లక్షణం కానిది ( )
ఎ. ఏక పౌరసత్వం బి. స్వతంత్ర న్యాయవ్యవస్థ
సి. లిఖితారాజ్యాంగం డి. కేంద్ర రాష్ట్రాలు మధ్య అధికారాల...

23. నెహ్రూ అధిక ప్రాముఖ్యత ఇచ్చిన విదేశీ విధానాన్ని ఏమని పిలుస్తారు. ( )
ఎ. న్యూడిల్ విధానం బి. పంచశీల విధానం సి. అలీన విధానం డి. మిశ్రమ విధానం

24. కింది వాటిలో బీజేపీ పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ కూటమి ఏది? ( )
ఎ. యునైటెడ్ ఫ్రంట్ బి. నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్
సి. యునైటెడ్ ప్రోగ్రెస్సివ్ అలయెన్స్ డి. నేషనల్ పీపుల్స్ ఫ్రంట్

25. సైలెంట్ వ్యాలీ ఉద్యమంను బలోపేతం చేసిన సంస్థ ఏది ( )
ఎ. గ్రీన్ పీస్ సంస్థ బి. కేరళ కిసాన్ మోర్చ
సి. సైలెంట్ వ్యాలీ పరిరక్షణ కమిటీ డి. కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్

26. 'START' ఒప్పందం అంటే ఏమిటి? ( )
ఎ. స్ట్రాటెజిక్ ఆర్మ్ రిడక్షన్ ట్రీటీ బి. సిస్టమేటిక్ అండ్ రెగ్యులర్ రికన్‌స్ట్రక్టింగ్ ట్రీటీ
సి. స్ట్రాటెజిక్ ట్రీటీ ఆఫ్ ఆర్మ్స్ రికన్‌స్ట్రక్టింగ్ టెర్మ్స్ డి. సిస్టమేటిక్ ట్రీటీ ఆఫ్ అక్విజేషన్ రూల్స్ ఆండ్ టెర్మ్స్

27. ''ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియను ప్రారంభిస్తాం'' అని కేంద్ర ప్రభుత్వం ఏ రోజున ప్రకటించింది? ( )
ఎ. జూన్ 2, 2009 బి. డిసెంబర్ 9, 2009 సి. జనవరి 14, 2010 డి. నవంబర్ 23, 2010

**జవాబులు:** 18. బి 19. ఎ 20. డి 21. సి 22. ఎ
23. సి 24. బి 25. డి 26. ఎ 27. బి